# మేడారంలో మందకృష్ణ మొక్కులు..!!

- ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర...
- శ్రీ సమ్మక్క - సారలమ్మ లను దర్శించుకున్న మహానేత...
- మహా జననేతపద్మశ్రీ మంద కృష్ణ , రాకతోఘన స్వాగతం..
- దేవతలకు చీరె,,సారె సమర్పన...



9

DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 24-03-2026




# సెలవు పెట్టి వెళితే క్షమించేస్తారా?

## టౌన్ ప్లానింగ్ అధికారి పై వేటు పడేదెన్నడు

- అక్రమ షెడ్డు కూల్చేదెన్నడు?
- అక్రమార్కుల పై చర్యలేవి?
- అవినీతి అధికారుల అండతో తూంకుంట భారీ షెడ్డు నిర్మాణం పూర్తి
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖాధికారులు
- ముందు అక్రమ నిర్మాణం అని కూల్చిన అధికారే
- కాసుల కోసం కక్కుర్తి పడి కాంప్రమైజ్ అయ్యారని ఆరోపణలు
- కూల్చిన చోటే మరల నిర్మాణం పూర్తి తో
- బట్టబయలైన అవినీతి అధికారి భాగోతం
- కలెక్టర్ కమిషనర్ కి ప్రజావాణిలో సైతం ఫిర్యాదులు
- అయినా చర్యల్లో ఆలస్యం వెనుక ఆంతర్యం ఏమిటి

2

కాసుల కోసం కక్కుర్తి పడి ఓ టౌన్ ప్లానింగ్ అధికారి మల్కాజ్ గిరి తూంకుంట ప్రధాన రహదారి వెంబడి చేపట్టిన అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తి చేయడంలో పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాడని విమర్శలు వస్తున్నా నేపథ్యంలో ఏ అధికారి అక్కడకు రాకుండా అన్ని విధాల కృషి చేశాడు అని చివరికి నిర్మాణం పూర్తి చేసే క్రమంలో సెలవు పెట్టి తప్పించుకున్నాడనేది ప్రధాన వాదన,మొదటగా అక్రమ నిర్మాణం అని కూల్చిన సదరు టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ షెడ్డు నిర్మాణ దారుల నుండి భారీ మొత్తంలో ముడుపులు రాబట్టుటకే అక్రమ నిర్మాణం అని కూల్చారనే ఆరోపణలు వినపడుతున్నాయి. ఆరోపణలకు మరింత బలం చేకూర్చే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారి సారథ్యంలో మరలా అక్రమ నిర్మాణ దారులు కూల్చిన చోటనే నిర్మాణాలు చేపట్టిన ఆ టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు తీసుకోక పోవడమే కాకుండా ఎంత మంది పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆ అధికారి అవినీతి భాగోతం బట్టబయలైంది.

డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్

## శ్రీరామనవమి ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



10



9

## చెట్లె ప్రతొక్కరికి... మనుగడ,!!

- అటవీని కాపాడితె అందరిభ విష్యత్తు అందకారం కాదు..
- ప్రతీనీటిబొట్టు బ్రతకటానికి పట్టు...

## ఐటిడిఏలో వినతులవెల్లు వేనా.. పరిష్కారం ఉందా?



11




# సెలవు పెట్టి వెళితే క్షమించేస్తారా?



## టౌన్ ప్లానింగ్ అధికారి పై వేటు పడేదెన్నడు

**కాసుల కోసం కక్కుర్తి పడి ఓ టౌన్ ప్లానింగ్ అధికారి మల్కాజ్ గిరి తూంకుంట ప్రధాన రహదారి వెంబడి చేపట్టిన అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తి చేయడంలో పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాడని విమర్శలు వస్తున్నా నేపథ్యంలో ఏ అధికారి అక్కడకు రాకుండా అన్ని విధాల కృషి చేశాడు అని చివరికి నిర్మాణం పూర్తి చేసే క్రమంలో సెలవు పెట్టి తప్పించుకున్నాడనేది ప్రధాన వాదన,మొదటగా అక్రమ నిర్మాణం అని కూల్చిన సదరు టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ షెడ్డు నిర్మాణ దారుల నుండి భారీ మొత్తంలో ముడుపులు రాబట్టుటకే అక్రమ నిర్మాణం అని కూల్చారనే ఆరోపణలు వినపడుతున్నాయి. ఆరోపణలకు మరింత బలం చేకూర్చే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారి సారథ్యంలో మరలా అక్రమ నిర్మాణ దారులు కూల్చిన చోటనే నిర్మాణాలు చేపట్టిన ఆ టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు తీసుకోక పోవడమే కాకుండా ఎంత మంది పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆ అధికారి అవినీతి భాగోతం బట్టబయలైంది.**

**డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం**
**హైదరాబాద్**

హైదరాబాద్ సిటీ లో అత్యంత కీలక శాఖల్లో ఒకటైన మునిసిపల్ శాఖ లో అవినీతి ఆరోపణలు రోజు రోజుకి పెరుగుతున్న క్రమంలో కొందరు అవినీతి అధికారుల పై వేటు పడిన మరికొంతమంది తప్పించుకొని తప్పించుకుంటూ అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఇలాంటి అవినీతికి పరాకాష్టగా చెప్పబడుతున్న అధికారుల వలన కొందరు నిజాయితీగా పని చేసిన వారికి సైతం అవినీతి మరక పడుతూనే ఉంది. మల్కాజ్గిరి జిల్లా శామీర్ పేట మండలం కీసర సర్కిల్-1 పరిధి లో తూముకుంట వార్డ్ నంబర్ 300 లో ప్రధాన రహదారి వెంబడి కథ కిచెన్ వెనుకాల భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరిగింది దీనికి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ మొదట ఈ షెడ్డు అక్రమం అని రెవెన్యూ శాఖతో కలిసి ఎనిమిది నెలల క్రితం వెళ్లి కూల్చారు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది షెడ్డు అక్రమ నిర్మాణం అనేది నిజం...నాల ఆక్రమించి షెడ్డు నిర్మించారన్నది వాస్తవమే... .కానీ సదరు టౌన్ ప్లానింగ్ అధికారి కూల్చింది కేవలం కాసుల కోసమే అనే విధంగా ఆయన వ్యవహ రించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కూల్చింది కేవలం అక్రమ నిర్మాణ దారుల వద్ద నుండి భారీ స్థాయిలో ముడుపులో రాబట్టుకోవచ్చని ఉద్దేశంతోనే అనేది తరువాత ఆ అధికారి తీరుతో తేట తెల్లం అయింది అని అంటున్నారు నిపుణులు. అందుకే కూల్చిన చోటనే నిర్మాణాలు చేపట్టిన సద రు టౌన్ ప్లానింగ్ అధికారి కళ్ళ ముందరే నిర్మాణం జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపొగ తన వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తయ్యేంత వరకు అక్రమ నిర్మాణానికి కంచుకోటగా నిల్చున్నారనే ప్రచారం బహిరంగంగా వినపడుతుంది. అందుకే ఎన్ని పిర్యాదులు వచ్చిన అక్రమ నిర్మాణం కూల్చలేదు సరి కదా అక్రమ నిర్మాణం ఆపలేదు డిడి9 వార్త అవినీతి అధికారి తీరు పై అక్రమ నిర్మాణం పై పని మొదలు పెట్టినప్పుడు నుండి అక్షర యుద్ధం చేసింది వరుస కథనాలు వెలువడ్డాయి ఈ


The Commissioner,
Greater Hyderabad Municipal Corporation,
Respected Sir,
Key points highlighted in the media reports:


Therefore, it is humbly requested that:
1. A comprehensive survey of the concerned land be conducted.
3. Illegal constructions be immediately stopped and legal action be initiated.
4. The role of concerned officials be investigated and necessary action be taken.
5. The inquiry report be made transparent and available to the public.
Thanking you,
Petitioner / Representative
DD9 VAARTHA
23 FEB

నేపథ్యంలో ప్రాంతం అంత డిడి9 వార్త కి బాసటగా నిలిచింది దీంతో అవినీతి అధికారికి ఉన్నతాధికారుల నుండి ప్రశ్నలు వర్షం మొదలైంది.ఒక్కసారిగా అన్ని వైపుల నుండి ఒత్తిడి రావడంతో సదరు టౌన్ ప్లానింగ్ అధికారి సెలవు పై వెళ్ళిపోయాడు సెలవు పై వెళితే చర్యలు ఉండవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంతలో అక్రమ నిర్మాణం పూర్తయింది అక్రమ నిర్మాణానికి పూర్తి సహకారం అందించిన టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని అక్రమ షెడ్డును కూల్చి వేయాలని ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా పేరుగాంచిన సదరు టౌన్ ప్లానింగ్ అధికారి గతంలో సైతం తన చేతివాటం ప్రదర్శించి ఎంతో మందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసేదని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టిన ఏదో ఒక రకంగా ఏదో ఒక కారణం చెప్పి ఉన్నది లేనిది లేనిది ఉన్నట్లుగా సృష్టించి వసూళ్ల పర్వం మొదలుపెట్టేవాడని,అనుమతులు ఏమీ లేని వారి దగ్గర అందిన కాడికి దోచుకునే వాడని తర్వాత పై అధికారుల నుండి ఒత్తిడి నేపథ్యంలో చర్యలు తీసుకుంటున్నానని చెప్పడంతో ముడుపులు ఇచ్చిన అక్రమ నిర్మాణ దారులతో చాలా సార్లు పెద్ద ఎత్తున వాగ్వాదం సైతం జరిగినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.ఆయన ఎంత చెపితే అంత ఇవ్వాల్సిందేనని లేదంటే ఏదో ఒక సమస్య సృష్టించి పనులు ఆపేవారనే నింద ఆ అధికారి పై ఉండేదని సన్నిహిత వర్గాలు చెపుతుండేవి ఏది ఏమైనా సంబంధిత అధికారి అక్రమ నిర్మాణం అని తెలిసి ఒకసారి కూల్చి ముడుపులు తీసుకుని అదే అక్రమ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తు నిర్మాణం పూర్తయ్యే వరకు తన కళ్ల ముందు అక్రమ నిర్మాణం పై అక్రమ దారుల పై చర్యలు తీసుకోపోవడం తో వచ్చిన ప్రతి ఆరోపణకి సాక్ష్యాలుగా నిలిచాయి అని విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి అక్రమ నిర్మాణ దారులపై అవినీతి అధికారి పై పిర్యాదులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, కమిషనర్, జోనల్ కమీషనర్ కు సైతం అందాయి అయినప్పటికీ అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తయ్యింది.అవినీతి అధికారి పై వేటు పడలేదు అని ఇక నైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని అవినీతి అధికారి పై వేటు వేసి అక్రమ నిర్మాణాన్ని కూల్చాలని ప్రాంత వాసులు కోరుతున్నారు.












# గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను ఖండించండి

- **పేద పిల్లలకు పౌష్టికాహారం దూరం చేయకండి**
- **విద్యా, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.**
- **ప్రభుత్వ వైద్యను నిర్వీర్యం చేసే కుట్రను అర్ధం చేసుకోవాలి.**
- **ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల కార్యదర్శి బాణాల వెంకట్రావమ్మ.**






**వైరా, మార్చి 23,డిడి 9 వార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తిని చదువుకునే పేద విద్యార్థులను శోభనం పెళ్లి కొడుకులతో పోలుస్తూ గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా మండలం కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలం విప్పలమడక గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఐద్వా విప్పలమడక గ్రామ అధ్యక్షురాలుగా సత్తెనపల్లి మాధవి, కార్యదర్శిగా ముత్తమాల కుమారి, ఉపాధ్యక్షురాలుగా మార్కాపురం కళావతి, సహాయ కార్యదర్శులుగా గరిడేపల్లి రామలక్ష్మి ముత్తమాల సంపూర్ణ, ముత్తమాల మాధవి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇటీవల గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూలీ పనులు చేసుకుంటూ అర్ధాకలితో జీవించే పేద కుటుంబాల పిల్లలు చదువు కుంటున్నారని, పేద విద్యార్థుల చదువులపై విషం చిమ్ముతూ మనువాద భావజాలాన్ని గరికపాటి నరసింహారావు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బడుల్లో మధ్యాహ్న భోజనమే ముఖ్యమైందని, భోజనంలో గుడ్డెట్టారా.. గాడిద గుడ్డెట్టారా.. అన్నం తినేవాడికి కోడిగుడ్డు పెట్టడం ఏంది? చదివితే చదువుకోవాలి? లేకపోతే వెళ్ళిపొమ్మని గరికపాటి వ్యాఖ్యానించడం వెనుక పేద విద్యార్థులు చదువులు మానేసి కుల వృత్తులు చేసుకోవాలె మనువాదుల ఆలోచన ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పిల్లలకు భోజనం పెట్టి, పుస్తకాలు ఇచ్చి, యూనిఫాం ఇచ్చి, ఇన్ని ఇస్తే వాడు చదువుతాడా..? శోభనం పెళ్లి కొడుకులా మంచమెక్కి కూర్చుంటాడు ! పేద విద్యార్థులకు ఇన్ని సౌకర్యాలా అంటూ గరికపాటి వ్యాఖ్యానించడం వెనుక ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులు చదువుకునే అవకాశం లేకుండా చేయాలనే ప్రయత్నం దాగి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్ధాకలితో జీవించే పేద పిల్లలు చదువుతున్నారని, నేడు పౌష్టికాహార లోపంతో ఎంతోమంది చిన్నారులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ప్రయోజనాల కోసం పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యా, పౌష్టికాహారాన్ని దూరం చేసే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటందని, దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ విద్యా, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. గరికపాటి నరసింహారావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సుజాత, రుద్రాక్షుల ఉమ, గరిడేపల్లి తులిసమ్మ గరిడేపల్లి కావేరి, గరిడేపల్లి భారతి, గరిడేపల్లి రామలక్ష్మి, గరిడేపల్లి మాధవి, గరిడేపల్లి అలివేలు, గరిడేపల్లి ఝాన్సీ, గరిడేపల్లి రాంబాయి గరిడేపల్లి నాగమణి, గరిడేపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ముట్టడి ముందు బీజేపీ నాయకుల అరెస్ట్

- **హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా గోదావరిఖని పోలీసుల ముందస్తు చర్యలు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 23 (డిడి9 వార్త):**
బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో జరగనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తారనే ముందస్తు సమాచారంతో గోదావరిఖని 2 టౌన్ పోలీసులు తెల్లవారు జామున బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి మూకిరి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఉన్నారు. వీరు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లే ప్రయత్నంలో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంఘీభావంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, జిల్లా నాయకులు లింగం నాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పోలీసుల చర్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారని ఆరోపించారు.

## భాజపా నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**పాలకుర్తి మార్చి 23(డిడి 9 వార్త)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రామచంద్ర రావు గారు రాష్ట్ర పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పాలకుర్తి నుండి బయలుదేరకుండా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను నెరవేర్చాలని ప్రజల పక్షాన కొట్లాడడానికి భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తీసుకుంటే నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో గద్దెనెక్కడం జరిగిందని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరు గ్యారెంటీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేనియెడల అనేకమైనటువంటి ముట్టడి కార్యక్రమాలు తీసుకుంటామని భాజపా నాయకులు ఎప్పుడూ కూడా అరెస్టులకు భయపడరని అవసరమైతే జైలుకు వెళ్లిన సరే 6 గ్యారంటీలు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరేవరకు కొట్లాడుతామని అన్నారు రైతు భరోసా పేరు మీద రైతులను నమ్మించి నట్టేట ముంచారని రైతులు కనీసం యూరియా లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు అరెస్టు అయిన వారిలో భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ జిల్లా నాయకులు శ్రీకాంత్ మండల నాయకులు ఇలబెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు






## విద్యా రంగంలో "ఏఐ" విప్లవం!!

- **పరిశోధనలకు సరికొత్త బాట ట్రాయ్**
- **సాంకేతికతతోనే విద్యా వికాసం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 23 (డిడి9 వార్త):**
గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్: ట్రాన్స్‌ఫార్మింగ్ రీసెర్చ్ అండ్ అకాడెమిక్స్ ఇన్ ది ఏఐ యుగం (ఓఈఆర్ టీఆర్ఏఏఐ 2026)" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు అత్యంత విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. సుధర్శన్ రావు ముఖ్య అతిథిగా హాజరై, కృత్రిమ మేధస్సు, ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ఆధునిక విద్యలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయని తన కీలక ప్రసంగంలో వివరించారు. మరో అతిథి డాక్టర్ ఈ. మనోహర్ విద్యా రంగంలో నిరంతర నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు, అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ పి. శంకరయ్య మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారని, అందిన 45 పరిశోధనా పత్రాలను పీర్ రివ్యూడ్ ఓపెన్ యాక్సెస్ జర్నల్‌లో ప్రచురించినట్లు వెల్లడించారు. విద్యా, పరిశోధన రంగాలలో ఏఐ సమర్థవంతమైన వినియోగంపై ఈ వేదికగా విస్తృత చర్చలు జరిగాయి. ఈ సదస్సు విద్యావేత్తలకు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరమైన అవగాహనను కల్పించిందని వివరిస్తూ దీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ శంకరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.




## భావితరాలకు స్ఫూర్తి సర్దార్ భగత్ సింగ్

- **భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**
- **ఖనిలో విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 23 (డిడి9 వార్త):**
స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక భాస్కర రావు భవనంలో సోమవారం అఖిల భారత విద్యార్థియువజన సమాఖ్య రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, కార్పొరేటర్ మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ, స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. కేవలం 23 ఏళ్ల వయస్సులోనే బ్రిటిష్ పాలకులకు గట్టి హెచ్చరికగా పార్లమెంట్‌పై బాంబు విసిరి తన స్వాతంత్ర్య సంకల్పాన్ని ప్రపంచానికి తెలియజేశారని అన్నారు. అలాగే లాలా లజపతిరాయ్ మరియు మహాత్మా గాంధీ వంటి నాయకుల ఉద్యమాల ప్రభావంతో విద్యార్థి దశ నుంచే భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని వివరించారు. 1931 మార్చి 23న భగత్ సింగ్‌తో పాటు శివరాం రాజ్‌గురు సుఖదేవ్ తపార్ లను ఉరిశిక్ష అమలు చేసిన బ్రిటిష్ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా రాత్రి వేళలోనే ఈ ఘటనను నిర్వహించిందని, దీనిపై దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఖనిలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భగత్ సింగ్ జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు. దేశ యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత సామాజికసమస్యలపైపోరాడాలనిపిలుపునిచ్చారు.ముఖ్యంగాడ్రగ్స్‌మరియు బెట్టింగ్ యాప్‌లకు యువత దూరంగాఉండాలని సూచించారు.

# గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి...

- గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి..
- వాడగూడెం సర్వే నెంబర్ 116 లో అక్రమాలు...
- జిల్లా కలెక్టర్ పూర్తి పరిశీలన చేయాలని జి ఎస్ పి డిమాండ్...
- రిలే నిరాహారదీక్షలకు శ్రీకారం ...

**మార్చ్ 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

సోమవారం వెంకటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జి ఎస్ పి అత్యవసర సమావేశం పూనెం మునేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ. 5వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండలం వాడగూడెం జెడ్ సర్వే నెంబర్ 116 లో గిరిజనేతరుల అక్రమ పట్టని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రెవిన్యూ రికార్డు ప్రకారంగా గతంలో ప్రభుత్వ భూమిగా ఉన్నప్పటికీ, ఆ ప్రభుత్వ భూమి బడా గిరిజనేతరునికి 16 ఎకరాలు ప్రభుత్వ భూమి ని ఎలా పట్టా చేశారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ భూమి పట్టా చేసుకొని ఆ పట్టాన్ని బ్యాంకు రుణం ద్వారా లక్షలలో రుణం తీసుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని, 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత నెల నుండి ప్రతి సోమవారం



ప్రజావాణిలో గిరిజనేతరుని అక్రమ పట్టాను రద్దు చేయాలని, ఫిర్యాదు చేసిన జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.మరికాల జెడ్ సర్వే నెంబరు 9 లో ఇదే గిరిజనేతరుడు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని బోరు కూడా వేస్తున్నాం ఎందుకు అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు.ఇది ఏజెన్సీ లేక నాన్ ఏజెన్సీ దీనికి సమాధానం అధికారులు చెప్పాలని ఆయన అన్నారు.ఒక బడా గిరిజనేతరుడు ప్రభుత్వ భూమి ద్వారా కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని. ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని పట్టాలు చేసుకుని రైతుబంధు ప్రధానమంత్రి కిషన్ డబ్బులు లక్షల రూపాయలు తీసుకున్నారని వెంటనే ఆ డబ్బులను రికవరీ చేసుకోవాలని జిల్లా ఉన్నత అధికారులని ఈ సందర్భంగా కోరారు. గిరిజనేతరునీ అక్రమ పట్టాను రద్దు చేయకపోతే ఏప్రిల్ మొదటి వారం నుండి వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బచ్చల దశరథం కురుసం సందీప్ ఆలెం రవి తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మచ్చ వెంకటరమణ మామ పెండ్యాల సత్యనారాయణ దశదినకర్మలకు హాజరైన తెలంగాణ రాష్ట్రఅటవీ అభివృద్ధిశాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

**23 మార్చ్ డిడి9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన పెండ్యాల సత్యనారాయణ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మావ దశదినకర్మలకు వారి స్వగృహం దుమ్ముగూడెం లో హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, తెల్లం హరికృష్ణ, సందీప్ రెడ్డి, బత్తుల రమేష్, భద్రాచలం నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు,



కొల్లాపూడి వరుణ్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ గా తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 24:**

తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియామకమైన సందర్భంగా తెలంగాణ శాసనసభ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అసెంబ్లీలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గతో మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.తదుపరి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొన్నారు..



## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదం వీరయ్య.

- బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల సహాయం అందజేత

**మార్చ్ 23 డి డి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్లూరు బుచ్చమ్మ మరియు కల్లూరి వెంకటరమణ కు చెందిన రెండు ఇల్లులు నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఖాళీ బూడిదవడంతో వారి కుటుంబాలు నిరాశ్రయులయ్యారు ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ఈరోజు రామచంద్రపురం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం బాధిత కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ తెల్లం హరికృష్ణ సర్పంచ్ తుర్రం రవి సందీప్ రెడ్డి బత్తుల రమేష్ భద్రాచలం కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు







## రామ మార్గం మార్గ దర్శనం!!

- ధర్మ రక్షణే ప్రతి మహిళా బాధ్యత
- మాతృశక్తి, దుర్గావాహిని ఆధ్వర్యంలో రామయ్య సుగుణాల స్మరణ
- రాముడిని ఆదర్శంగా తీసుకుని పిల్లలను తీర్చిదిద్దాలి రాఘవాచారి

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 23 (డిడి9 వార్త):**

గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీ శివాలయంలో విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి, దుర్గావాహిని ఆధ్వర్యంలో రామోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సుమారు 70 మంది మహిళలు హాజరుకాగా, ముఖ్య వక్తగా విచ్చేసిన రాఘవాచారి శ్రీరాముని ఉన్నతమైన సుగుణాలను, మానవ రూపంలో దైవత్వం ఎలా ఉంటుందో వివరించారు. ప్రతి ఒక్కరూ రాముని ఆదర్శప్రాయమైన నడవడికను అనుసరించాలని, దేశం, ధర్మ రక్షణ కోసం మహిళలు తమ వంతు బాధ్యతను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా పిల్లలను రాముడు, సీతమ్మల ఆదర్శాలతో పెంచాలని, ఒక రాజుగా, భర్తగా రాముడు పాటించిన ధర్మాలు నేటి సమాజానికి దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆరెల్లి మమత, దుర్గావాహిని సంయోజక తిరుమల, నగర ఉపాధ్యక్షురాలు లలిత, మాతృశక్తి సంయోజిక భవాని, సహ సంయోజక వీణ, సేవ ప్రముఖ ఇందిర పాల్గొన్నారు. వీరితో పాటు కార్యకర్తలు భాగ్యలక్ష్మి, తిరుమల, దుర్గావాహిని బాధ్యులు స్వప్న, శ్రీలత, శ్రీజ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. మన జీవన విధానంలో రామ సుగుణాలను ఆచరిస్తూ ధర్మ రక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వక్తలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## పింఛన్ల హామీలు అమలు చేయాలి..

- ఎమ్మార్పీఎస్ హెచ్చరిక..
- హామీలు అమలు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తాం..

**మార్చ్ 23 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఎమ్మార్పీఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్ అర్హులైన పలువురికి పింఛన్లు ఇవ్వకపోవడం అన్యాయం అని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ, వికలాంగులకు రూ.6000, ముద్దులు మరియు వితంతువులకు రూ.4000 పింఛన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం ఆ హామీలు అమలు కాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పింఛన్లు అమలు చేయాలని లేకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడులు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, యాసం మహేష్ మాదిగ, మల్లికార్జున మాదిగ, గుద్దేటి నాగరాజు మాదిగ, తిప్పనపల్లి సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని సెంట్రల్ లేబర్ రీజినల్ కమిషనర్ కు వినతి.

**డిడి9వార్త / రామగుండం మార్చి 24:**

ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమల్లోకి తేవాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకుని, తక్షణమే వాటిని పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని ఐ ఎఫ్ టి యూ,జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, ఎస్ వెంకటేశ్వరరావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐ ఎఫ్ టి యూ,ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు సోమవారం నాడు సెంట్రల్ లేబర్ రీజినల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఐ ఎఫ్ టి యూ,రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో. జాతీయ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్, బిప్రదీప్, ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఇండియన్ లేబర్ కాంగ్రెస్ మరియు ఇంటర్నేషనల్ లేబర్ సంస్థ నిర్ణయాలు తీర్మానాలకు భిన్నంగా కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశ, ప్రజాస్వామిక పద్ధతుల్లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 44 రకాల కార్మిక చట్టాల లో ఉన్న కీలకమైన 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ను పార్లమెంట్లో తనకున్న మంద బలంతో ఆమోదం చేసుకున్నదని పేర్కొన్నారు. ఈ లేబర్ కోర్సును అమలు చేయమని కేరళ బెంగాల్ తమిళనాడు వంటి రాష్ట్రాలు ప్రకటించారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రాష్ట్రంలో లేబర్ కోర్స్ అమలు చేయలేమని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక తీర్మానం చేసి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలనివారు డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్స్ ఆమల్లోకి వస్తే దేశంలో ఉన్న సుమారు 50 కోట్ల మంది కార్మిక వర్గానికి సంబంధించిన జీవనాధార హక్కులైనా కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, హక్కును,సమ్మె చేసే హక్కును, యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కును, యాజమాన్యంతో గాని ప్రభుత్వంతో గాని నెగోషియన్ చేసే హక్కును, 8 గంటల పని దినపు హక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ రూపకల్పన, వాటి లక్ష్యం సతీష్ విదేశీ బడా కార్పొరేట్ సంస్థల లావాపేక్షకు ఉద్దేశించినవని అన్నారు. కార్మికుల శ్రమశక్తిని కారు చౌకగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగేస్కోవడానికి, బడా కార్పొరేట్ సంస్థలు ఈ దేశ సంపదను లూటీ చేయడానికి ఈ లేబర్ కోడ్స్ చట్టబద్ధమైన అవకాశాలు కల్పిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.సభకు అధ్యక్షత వహించిన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు





ఐ కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఐ ఎఫ్ టు యు తో సహా కార్మిక సంఘాలన్నీ లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తున్నాయని అన్నారు నిజానికి లేబర్ కోర్స్ లో ఉన్న అంశాలన్నీ ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే దేశంలో ఉన్న 93% అసంఘాతరంగా కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని సంఘటిత రంగంలో ఉన్న కార్మికులు కూడా నష్టపోతారని కోట్లాదిమంది కార్మికుల్ని చట్టాల పరిధి నుండి తొలగించడానికి ఉద్దేశించినవే ఈ లేబర్ కోడ్స్ అని అన్నారు. కార్మికులు ఉద్యోగులు శాశ్వత ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని వారికి ఉపాధి ఉద్యోగ భద్రత ఉండదని సామాజిక భద్రతలో భాగమైన అనేక సంక్షేమ పథకాలు రద్దవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకు పూర్తి అధికారాలను దఖలు పరిచే ముఖ్యంగా హై అండ్ ఫైర్ పాలసీని అమలు చేయడానికి చట్టబద్ధ అవకాశాలు కట్టబెడతాయని పేర్కొన్నారు. ఆర్ ఎల్ సి కి వినత తన సమర్పించిన ప్రతినిధి బృందంలో ఐ ఎఫ్ టి యూ,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐ కృష్ణ ఎం శ్రీనివాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్ జాతీయ ఉపాధ్యక్షులు బి ప్రదీప్ ఎస్ వెంకటేశ్వరరావు వెంకన్న , ఈ నరేష్, బి అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామ కృష్ణ ఐ రాజేశం ఎం కొమరయ్య డి రాజేశం, పేరుక వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

సెంట్రల్ లేబర్ రీజినల్ కార్యాలయం వద్ద జరిగిన మహాధర్నాలో కార్మికులకు మద్దతుగా పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించింది.

# బోనకల్ గ్రామ శుభ్రత-పరిశుభ్రతే మా ధ్యేయం

- **బోనకల్ మెయిన్ సెంటర్ అభివృద్ధిపై సర్పంచ్ జ్యోతి కొండ ప్రత్యేక దృష్టి**
- **అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థపై పరిశుభ్రత చర్యలు తీసుకున్న సర్పంచ్**
- **మెయిన్ సెంటర్లో ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ స్థలాలను కేటాయింపు**
- **బోనకల్ నుండి జగ్గయ్యపేట వెళ్ళే ఆటోలకు పార్కింగ్ స్థలం కేటాయింపు**
- **బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన మండల అధికారులు**

**బోనకల్,మార్చి 23,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ అభివృద్ధిపై గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రత్యేక దృష్టి సారించారు.గతంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా పునరుద్ధరించి,డ్రైనేజీ పై చిన్న గోడను నిర్మించి మురికి కంపు రాకుండా పూర్తిగా మూతలతో నింపి శుభ్రంగా సక్రమంగా మార్చడం జరిగింది.దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గణనీయంగా తగ్గనున్నట్లు వారు పేర్కొన్నారు. మెయిన్ సెంటర్లో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని,వాహనదారుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను పంచాయతీ పాలకవర్గం కేటాయించింది.ప్రధానంగా సెంటర్లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్,కూరగాయల మార్కెట్ ఎదురుగా అలాగే బ్రిడ్జి చివరి భాగంలో బైక్ పార్కింగ్ స్థలాలను కేటాయించినట్లు తెలిపారు,ఈ చర్యల వల్ల రహదారులపై రద్దీ తగ్గి,ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులకు సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. బోనకల్ నుండి జగ్గయ్యపేట వెళ్లే ఆటోలకు కూడా పార్కింగ్ స్థలాన్ని కేటాయించడం జరిగింది. శుభ్రత పరిశుభ్రతే మా ధ్యేయం అని సర్పంచ్ జ్యోతి కొండ పేర్కొంటూ,గ్రామాన్ని పరిశుభ్రంగా,అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మెయిన్ సెంటర్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శించిన బోనకల్ మండల ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎస్సై పొదిలి వెంకన్న సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం పనితీరును అభినందించారు. గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ కొండ,గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు,ఉప్పర శ్రీను,షేక్ నాగుల్ మీరా,సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని,సుధాకర్ రావు,తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీను,భారతీయ జనతా పార్టీ నాయకులు గూగులోతు నాగేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్,గంగుల పుల్లయ్య, షేక్ బాజీ, జరుపల శివకృష్ణ, గుగులోతు శ్రీను,స్థానిక వ్యాపారస్తులు సెల్ పాయింట్ రాము,కలవల బాబు, వాచ్ షాప్ ప్రసాద్,కాలేబు,వీరయ్య,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,మల్టీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు,స్థానిక వ్యాపారస్తులు బోనకల్ ఖమ్మం సెంటర్ లో ఈ మార్పులపై హర్షం వ్యక్తం చేస్తూ,సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.





# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఉల్లాస్ కోఆర్డినేటర్..

**మార్చ్ 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం ములుగు జిల్లా ఉల్లాస్ కో ఆర్డినేటర్ లైజనింగ్ ఆఫీసర్ పీర్ల కృష్ణ బాబు తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు, మంచినీటి వసతి ఇతర సౌకర్యాలను పరిశీలించిన కృష్ణ బాబు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా, అక్రమబద్ధంగా కొనసాగించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.








# చిన్నారికి ప్రముఖుల ఆశీర్వచనాలు

**చింతకాని,మార్చి 23,(డీడీ9 వార్త):**

లండన్లో నివాసం ఉంటున్న చిల్లంకూరి మోహన్ రావు,మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి సైదేశ్వర్ రావు,భద్రమ్మల కూతురు వాణిల చిన్న కుమారుడు దేవాన్ష్ పుట్టు వెంట్రుకల వేడుక పెనుగ్రంచిప్రోలులో నిర్వహించారు,చిన్నారి దేవాన్ష్ ను నాగులవంచ గ్రామస్తులు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో వంకాయలపాటి సత్యనారాయణ,సుజాత,అంబటి శాంతయ్య, చావా అరుణ్ కుమార్,ఆలిస్యం బసవయ్య, అంబటి సత్యనారాయణ,కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని బాబురావు,అంబటి లక్ష్మయ్య,చల్లా పురుషోత్తం,మండేపూడి మదన్,నల్లమోతు ప్రభాకర్, నెల్లూరి రమేష్,నన్నకఅప్పారావు, గువ్వల విరదాస్,చింతనిప్పు నరసింహారావు , ముప్పిడి వెంకటేశ్వర్లు,ఇమ్మడి కాశయ్య ,తోటకూరి చిన్న, గింజుపల్లి బాలకృష్ణ,ఆలస్యం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# మంచి నీటి చేతి పంపుని ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**బోనకల్,మార్చి 23,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని కలకోట గ్రామంలోహోప్ చారిటబుల్ సొసైటీ వారి సహకారంతోనూతనంగా ఏర్పాటుచేసిన చేతి పంపును సోమవారం గ్రామ సర్పంచ్ పైడిపల్లి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ ప్రజల త్రాగునీటి సౌకర్యార్థం మంచినీటి పంపును ఏర్పాటు చేసిన హోప్ చారిటబుల్ సొసైటీ వారిని అభినందించారు.వారి సేవలు మండల వ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు, పైడిపల్లి కిషోర్ కుమార్,బోనకల్ ఎంఈఓ దామల పుల్లయ్య,మాజీ సర్పంచ్ బందెల ముత్తయ్య ప్రోత్సాహంతో ఈ చేతిపంపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాలపల్లి లో ఉన్న మాల పెద్దలు, స్త్రీలు ,పురుషులు, యూత్ ,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు గ్రామ పెద్దలు హోప్ చారిటబుల్ ట్రస్ట్ వారిని పాస్టర్ ఎర్నెస్ట్ పాలుని పాస్టర్ జాన్కి ధన్యవాదాలు తెలిపారు.



## గృహజ్యోతి దరఖాస్తులను స్వీకరించి తక్షణమే ఉచిత విద్యుత్ వర్తింపచేయాలి..

- **అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ.**

**మణుగూరు.మార్చి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని కొత్త రేషన్ కార్డు దారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు ఉన్న చాలామంది లబ్ధిదారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం వర్తించడం లేదని,పాత దరఖాస్తులను సాంకేతిక కారణాలవల్ల లేదా డేటా అప్డేట్ కాకపోవడం వల్ల పెండింగ్లో ఉన్నాయని క్షేత్రస్థాయిలో తెలుస్తుందని, దీనివల్ల నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. కావున ఈ సమస్యలను పరిష్కారానికి గాను వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేసినట్టు ఆమె తెలిపారు. గతంలో దరఖాస్తు చేస్తే ఆమోదం పొందిన వారి నుండి కొత్త రేషన్ కార్డుదారులు ఆత్రంగా తాజాగా తమ దరఖాస్తులు ఎంపీడీవో మరియు మున్సిపల్ కార్యాలయం లో స్వీకరించేలా ఆదేశాలు ఇవ్వాలి. కొత్తగా వివాహమైన వారు మరియు కొత్త కార్డుదారులు ఇబ్బంది పడకుండా త్వరితగతిన దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వెంటనే విద్యుత్ శాఖ డేటా బేస్ లో వారి వివరాలు అప్డేట్ అయ్యేలా చూడాలని, సానుకూలంగా స్పందించి తగిన ఉత్తరాలు జారీ చేయాలని అధికారులను కోరినట్లు ఆమె తెలిపారు.



## ఏరియా హాస్పిటల్‌లో త్వరలో 'క్యాత్ ల్యాబ్' ప్రారంభం!!

- **సింగరేణి ఆసుపత్రిలో అత్యాధునిక గుండె వైద్య సేవలు**
- **రెనే హాస్పిటల్ భాగస్వామ్యంతో కార్మికులకు మెరుగైన వైద్యం**
- **ల్యాబ్ పురోగతిని పరిశీలించిన డాక్టర్ల బృందం**
- **సీఎంఓ డా. కిరణ్ రాజ్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 23 (డిడి9 వార్త):**

సింగరేణి రామగుండం ఏరియా హాస్పిటల్‌లో త్వరలో ప్రారంభం కానున్న అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ఏర్పాటుపై సోమవారం సింగరేణి మెయిన్ హాస్పిటల్ సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెనే హాస్పిటల్ ప్రతినిధులు, వెండర్లతో భేటీ అయి, ల్యాబ్ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన గుండె సంబంధిత వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ క్యాత్ ల్యాబ్‌ను అతి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, వైద్యులు బాలకోటయ్య, అంబికా, రాజేశ్వర్ రావు, రమేష్, ఇతర వైద్య బృందం పాల్గొని ల్యాబ్ నిర్వహణపై చర్చించారు. రామగుండం ఏరియా కార్మికులకు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర సమయాల్లో మెరుగైన చికిత్స లభిస్తుందని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు.








## అశ్వారావుపేటలో అడుగడుగున వెలుస్తున్న అక్రమ బెల్ట్ షాపులు అధిక ధరలకు విక్రయాలు కుదేలు అవుతున్న నిరుపేదలు

- **అశ్వారావుపేటలో ఆగని 'బెల్ట్' జోరు: ఊరూరా మందు దుకాణాలు!**

**అశ్వరావుపేట:మార్చి 23(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట మండలంలో అధికారిక మద్యం దుకాణాల కంటే అక్రమంగా నడిచే బెల్ట్ షాపుల హడావిడే ఎక్కువగా కనిపిస్తోంది. నిబంధనల ప్రకారం కేవలం అనుమతి పొందిన వైన్ షాపుల్లోనే మద్యం విక్రయించాలి, కానీ ఇక్కడ మాత్రం గల్లీ గల్లీలో మద్యం ఏరులై పారుతోంది.

**గ్రామాల్లో మినీ బార్లు**

అశ్వారావుపేట మండల పరిధిలోని మారుమూల గ్రామాల్లో సైతం కిరాణా కొట్టు నుంచి హోటళ్ల వరకు ప్రతిచోటా మద్యం లభ్యమవుతోంది.ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పి ధరల కంటే రూ. 20 నుండి రూ. 50 వరకు అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాపుల నిర్వాహకులు సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారు.

వైన్ షాపులు నిర్ణీత సమయానికే మూసివేసినప్పటికీ, బెల్ట్ షాపులు మాత్రం రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. ప్రభావితమవుతున్న పేద కుటుంబాలు ఈ అక్రమ మద్యం విక్రయాల వల్ల గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కూలి పనులకు వెళ్లే పురుషులు సంపాదించిన సొమ్మంతా ఇంటికి చేరకముందే గ్రామాల్లోని బెల్ట్ షాపుల పాలవుతోంది. యువత సైతం ఈ వ్యసనానికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు ఉందా?**

ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నా, మరుసటి రోజు నుండే యథావిధిగా విక్రయాలు ప్రారంభమవుతున్నాయి. రాజకీయ అండదండలు, కొందరు అధికారుల మామూళ్ల వల్లే ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రజల డిమాండ్:**

అశ్వారావుపేట పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటం కోసం తక్షణమే ఈ అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని లేని పక్షంలో రోడ్డెక్కి ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి బెల్ట్ దుకాణాలను మేసివేసి పేద ప్రజల జీవితాలను వారి కుటుంబాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు..







## గుండెపోటుతో రాజు కంప్యూటర్స్ అధినేత రాజు మృతి.

- **రాజు లాంటి సేవాభావం గల వ్యక్తులు అరుదు..**
- **ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ హృదయాల్లో నిలిచిపోతాయన్న సహచరులు..**

**మణుగూరు.మార్చి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం లో సోమవారం నాడు విషాద సంఘటన చోటు చేసుకుంది. రాజు కంప్యూటర్స్ నిర్వాహకుడు ఓబులాపూర్ రాజు సోమవారం ఉదయం ఆకస్మిక గుండెపోటు తో మృతి చెందారు.మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ సమీపంలో ఉన్న తన కంప్యూటర్ సెంటర్ లో ఉండగానే ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.గమనించిన స్నేహితులు, కుటుంబ సభ్యులు వెంటనే వంద పడకల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజు మరణవార్త విన్న కుటుంబ సభ్యులు,స్నేహితులు స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా విద్యాసేవలను అందిస్తూ.. అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన రాజు గారి ఆకస్మిక మరణం నిజంగా చాలా దురదృష్టకరం, హృదయ విదారకం అని స్థానికులు పేర్కొన్నారు.కంప్యూటర్ విద్యను గ్రామీణ ప్రాంతానికి తీసుకువచ్చి, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప సేవకుడు అని, ఆయన బోధన కేవలం పాఠాలకే పరిమితం కాకుండా,విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి జీవితంలో ఎదగడానికి ప్రేరణనిచ్చింది అని అలాంటి మహనీయుడు గుండెపోటుతో అకస్మాత్తుగా మనలను విడిచి వెళ్ళిపోవడం తీరని లోటు అని వారి సహచరులు,మిత్రులు,స్థానికులు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని వారు ప్రార్థించారు.



## ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు?

- **అప్రమత్తమైన పోలీసులు**

**డి డి 9 వార్త,**
**ములుగు జిల్లా : మార్చి 23**

ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది, కోర్టులో బాంబు పెట్టినట్టు గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా పంపారు. కోర్టులకు వరుసగా వస్తున్న బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే ఏపీ, తెలంగాణలో పలు జిల్లా కోర్టులకు బెదిరింపుల కలకలం రేపగా, సోమవారం ములుగు జిల్లా కోర్టుకు కూడా అలాంటి హెచ్చరిక వచ్చింది.

ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆగంతకుల నుంచి ఈమెయిల్ రావడంతో వెంటనే చర్యలు ప్రారంభించారు. పోలీసులు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి, పూర్తిగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రతి మూలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనతో కోర్టు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవలి కాలంలో వరుసగా ఇలాంటి బెదిరింపులు రావడంతో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.



# పర్ణశాల పంచాయతీలో బోటు షికార్ మరియు వాహన పార్కింగ్ మరుగుదొడ్ల వేలం పాటలు ఖరారు

- **2026 2027 సంవత్సరానికి గాను లైసెన్స్ హక్కులు**
- **పర్ణశాల గ్రామపంచాయతీకి వాహన పార్కింగ్(ఆశీలు వసూలు) ద్వారా పెరిగిన ఆదాయం బోటి షికారు వేలంపాటకి తగ్గిన ఆదాయం**

**మార్చ్ 23 ( డి డి 9 వార్త ) దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయతీ ఆఫీసులో సోమవారం నాడు వాహన పార్కింగ్ మరియు బోటు షికారు మరుగుదొడ్ల బహిరంగ వేలం పాటలు జరిగినాయి. 2026 2027 సంవత్సరానికి గాను లైసెన్స్ హక్కులు కల్పించడానికి పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ వేలం పాటలు సోమవారం నాడు ఖరారు అయినవి. ముందుగా జరిగిన వాహన పార్కింగ్ వేలంపాటకి పోడియం వెంకటరమణ సీతానగరం మరియు సోయం కనకారావు పెద్ద బండిరేవు ఇద్దరు పోటీ పడగా సోయం కనకారావు హెచ్చు పాట పాడి 70,20,000 లకు పాట తగ్గించుకున్నాడు. కాగా గత సంవత్సరం పాట 6100000లకు ఖరారు కాగా 2026 27 వేలం పాట ద్వారా పర్ణశాల గ్రామ పంచాయతీకి సుమారుగా 10,20,000 ఆదాయం పెరిగింది.

గోదావరి బోటు షికార్ వేలం పాట

పర్ణశాల పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన గోదావరి బోటు షికారు వేలంపాట 2026 27 సంవత్సరానికి లైసెన్స్ హక్కులకు జరిగిన వేలంపాటలో సోయం రమేష్ 42 లక్షల 50 వేలకు హెచ్చు పాట పాడి పాట దక్కించుకున్నాడు. గత సంవత్సరం పాట








44 లక్షల 40.000 వేలంపాట ఖరారు కాగా ఈ సంవత్సరం ఈ వేలంపాటలో 1,90,000 పంచాయతీకి ఆదాయం తగ్గింది.

**మరుగుదొడ్ల వేలం పాట**

పర్ణశాల పంచాయితీ మరుగుదొడ్ల వేలం పాట 2026 27 గాను కల్పించిన లైసెన్స్ హక్కులను ముసలమడుగు గ్రామానికి చెందిన సకినం సంతోష్ 1 లక్ష 25 వేలకు దక్కించుకున్నాడు. ఈ బహిరంగ వేలం పాట కార్యక్రమంలో పర్ణశాల సర్పంచ్ వాగ ఖాదర్ బాబు కార్యదర్శి శ్రీనివాసరావు మరియు ఎంపీ ఓ ఎంపీడీవో గ్రామస్తులు పాటదారులు పాల్గొన్నారు

# నకిలీ పత్రాలతో ఇల్లు...మైనర్ పేరుతో పొజెషన్!

- **ములుగులో రిజిస్ట్రేషన్ – బ్యాంకు లోన్ మోసం వెలుగులోకి**

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు పట్టణంలోని ఇంటి నం. 2134 వ్యవహారం నకిలీ పత్రాలు, తప్పుడు రికార్డులు, బ్యాంకు లోన్ మోసం ఆరోపణలతో పెద్ద వివాదంగా మారింది. బయటపడుతున్న వివరాలు అధికార వ్యవస్థ పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, ఇంటి రికార్డులు ఒకరి పేర్లపై ఉండగా, యాజమాన్యం మరొకరి పేరుతో నమోదు కావడం గంభీరమైన విరుద్ధతగా మారింది. ఒకే ఆస్తికి మూడు పేర్లు చుట్టుముట్టడం వెనుక అసలు కథ ఏమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ అంశంపై ఫిర్యాదు అందుకున్న అధికారులు విచారణకు ఆదేశించగా, మున్సిపల్ కమిషనర్ స్థాయిలో జరిగిన పరిశీలనలో ధృవీకరణ పత్రం నకిలీ అని తేలడం సంచలనం రేపింది. కానీ ఇంత పెద్ద విషయం బయటపడిన తర్వాత కూడా తదుపరి చర్యలు లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

ఇక అసలు ట్విస్ట్ ఏమిటంటే... అదే ఆస్తిపై గిఫ్ట్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ జరగడం, ఆ పత్రాల ఆధారంగా బ్యాంకు నుంచి సుమారు ₹15 లక్షల హౌస్ లోన్ పొందినట్లు ఆరోపణలు రావడం. బ్యాంకు రికార్డుల్లో 2008 నుంచే పొజెషన్ ఉన్నట్లు చూపించడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అయితే, 2008లో సంబంధిత వ్యక్తి మైనర్‌గా ఉండటం ఈ కేసుకు కీలక మలుపు. 10వ తరగతి చదువుతున్న సమయంలోనే ఆస్తిపై పొజెషన్ చూపించడం ఎలా సాధ్యమైందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా అసలు వివాహమే కానీ అమ్మాయి పేరు మీదగా అత్తగారి ఇంటి పేరు మారడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇది పూర్తిగా అవాస్తవం చట్టానికి విరుద్ధంగా నకిలీ పత్రాలతో చట్టాన్ని అవహేళనగా చేస్తూ తయారు చేసిన ధ్రువపత్రాలతో గుండెబోయిన శ్రీ కల పేరు పై మార్పిడి చేసినట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. అసలు విషయమే ఏమిటంటే2008లో పదవ తరగతి చదువుతున్నది.ఆ సమయంలో వివాహం జరగలేదు.2012 లో వివాహం జరిగితే 2008 అని ,ఆ సమయంలోనే పొజెషన్ లో ఉన్నట్లు చిత్రీకరించారు. అలాగే మరొక విషయం ఏమిటంటే 2006 సంవత్సరంలోనే గుండేబోయిన సరోజన అనారోగ్యంతో మృతి చెందారు. కానీ 2008 సంవత్సరంలో మృతి చెందిన వ్యక్తి బ్రతికి వచ్చి, వివాహం జరగని గుండబోయిన శ్రీ కల పేరు మీద మ్యూటేషన్ చేసినట్టుగా ఫోర్జరీ సంతకాలతో దొంగ డాక్యుమెంట్లను తయారు చేయడం చర్చనీ అంశంగా మారుతుంది.ఇది పత్రాల అసలుదనం, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై పెద్ద ఎత్తున సందేహాలు రేకెత్తిస్తోంది. ఇంతకీ నకిలీ పత్రం ఎవరు జారీ చేశారు? రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది? బ్యాంకు లోన్ ఎలా మంజూరైంది? అనే ప్రశ్నలకు సమాధానాలు మాత్రం ఇంకా దొరకడం లేదు. పైగా, ఈ వ్యవహారంపై అడిగిన ప్రశ్నలకు “రికార్డులు లేవు” అని సమాధానం రావడం అధికారుల వైఖరిపై మరింత అనుమానాలు పెంచుతోంది. మొత్తం మీద ఈ కేసు నకిలీ పత్రాలు, రికార్డు మార్పులు, ఆర్థిక మోసం, అధికారుల నిర్లక్ష్యం— కలిసిన పెద్ద ఎత్తున అక్రమాల బింబంగా కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# పర్ణశాల పంచాయితీ బహిరంగ వేలంపాటల్లో రసాభాస

- **పర్ణశాల పంచాయితీ బహిరంగ వేలంపాటల్లో రసాభాస**
- **ముందస్తు గ్రామ సభలు లేకుండా బహిరంగ వేలం పాటలేమిటి నిలదీసిన పిసా కమిటీ**

**మార్చ్ 23 DD9 వార్త దుమ్ముగూడెం**

ఈరోజు పర్ణశాల పంచాయతీలో బహిరంగ వేలం పాటలలో రసభస జరిగినట్టు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే పంచాయతీ బహిరంగ వేలం పాటలు జరిగే ముందు పిసా కమిటీలకు గాని పీసామొబైల్లేజర్ కమిటీ సభ్యులకు గాని తెలియపరచకుండా ఎటువంటి ముందస్తు గ్రామసభలు నిర్వహించకుండానే వేలంపాటలు ఎలా నిర్వహిస్తారని పంచాయతీ సెక్రటరీని పిసా కమిటీ నిలదీసింది. పంచాయతీ



ప్రజల యొక్క ఆమోదం మీకు అవసరం లేదా అంటూ మండిపడింది. ఆసీలు పట్టిక రేట్లు విధివిధానాలు డిపిఓ గారు ఆమోదించకుండానే బహిరంగ వేలం పాటల నిర్వహించడం ఏమిటని పంచాయతీ సెక్రటరీని నిలదీయడంతో మౌనంగా ఉండి వేలం పాటలు నిర్వహించినట్లు తెలుస్తోంది. దీనిపై పీసా కమిటీ సభ్యులు సెక్రటరీ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అసంబద్ధంగా జరిగిన ఈ వేలం పాటలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వేలం పాటలు జరిగిన తీరుపై పిసా కమిటీ మరియు పెస మొబైల్లేజర్ సభ్యులు హైకోర్టును ఆశ్రయిస్తామని మీడియా ప్రతినిధులకు తెలిపినట్టు తెలుస్తుంది.

# వైరా లయన్స్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా వై.బుచ్చి రామారావు

- **లయన్స్ క్లబ్ కు పది అవార్డులు**

**వైరా, మార్చి 23,డిడి 9 వార్త :**

వైరా రీజియన్ పరిధిలో వైరా లయన్స్ క్లబ్ కు 10 అవార్డులు లభించాయి. రీజియన్ పరిధిలో మొత్తం 13 లయన్స్ క్లబ్ లు ఉండగా వైరా లయన్స్ క్లబ్ గత ఏడాది జులై నుంచి ఫిబ్రవరి వరకు 275 సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను క్లబ్ లో ఉన్న సభ్యులందరి సహకారంతో ఉత్తమ అధ్యక్షులుగా వై.బుచ్చి రామారావు అవార్డును అందుకున్నారు. వైరా లయన్స్ క్లబ్ పేదలకు నిత్యవసర సరుకులు,విద్యార్థులకు ఆర్థిక సాయం,ట్రై సైకిల్స్, కుట్టుమిషన్లు, లక్ష మందికి పైగా కంటి పరీక్షలు, క్యాలెండర్ ఈవెంట్స్ గురుకుల పాఠశాలలో పర్మినెంట్ ప్రాజెక్టుగా వాటర్ ప్లాంట్, కార్మియా కలెక్షన్ ఉచిత డయాబెటిస్ క్యాంపులు మోటివేషన్ క్లాసులు లు నిర్వహించారు. రీజియన్ మీట్ లో ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ ఉత్తమ ఫోటో ఎగ్జిబిషన్ ఉత్తమ రిజిస్ట్రేషన్ ఉత్తమ డ్రస్సు అవార్డు కమిటెడ్ లయన్స్ అవార్డులను రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ చేతుల మీదుగా కల్లూరులో వి ఆర్ కె కన్వెన్షన్ లో ఆదివారం జరిగిన రీజియన్ మీట్ లో అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ,జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు,రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు,జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉంద్రు వరలక్ష్మి, క్లబ్బు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాస రావు, నూకల ప్రసాదరావు, నాళ్ళ నాగేశ్వరరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రంగా రమేష్ పులి కృష్ణర్జున రావు, వెన్నపూసల వీరారెడ్డి,ఏపూరి రాజారావు,చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ ,సుగ్గల మాధవి ,ఏడు నూతల శ్రీదేవి పాల్గొన్నారు



# సామాజిక న్యాయ సాధనలో ముందుండి నడిచే నేత మన శంకర్ అన్న

- **షాద్ నగర్ సీనియర్ నాయకులు, మైనార్టీ నేత ఎం.డి. ఇబ్రహీం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి23):::**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుందని, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఓబీసీ విభాగం చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించాడం హర్షించదగ్గ విషయమని సీనియర్ నాయకులు, మైనార్టీ నేత ఎండి ఇబ్రహీం కొనియాడారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో గాంధీభవన్లో సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓబిసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా ఆయనను మైనార్టీ నేత ఇబ్రహీం కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నేత ఇబ్రహీం మాట్లాడుతూ... సామాజిక న్యాయ సాధనలో శంకర్ అన్న ఎప్పుడూ ముందుంటారని, ఓబీసీ చైర్మన్‌గా ఆయన నియామకం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. శంకర్ అన్న నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడా?

- **లోక్‌సభలో ఎంపీ డా. కడియం కావ్య**

**జనగామ మార్చి 23 (డిడి 9వార్త ) బ్యూరో**

తెలంగాణలోని ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థితిగతులు, ఆధునీకరణపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. వరంగల్‌లో ఆధునిక సాంకేతిక శిక్షణ, కొత్త సంస్థల ఏర్పాటు పై స్పష్టత కోరారు. కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానంగా రాష్ట్రంలో 301 ఐటీఐలు, వరంగల్‌లో 30 ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కొత్త ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐలపై ప్రతిపాదనలు లేవని కేంద్రం తెలిపడంతో ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. వరంగల్ యువతకు ఆధునిక నైపుణ్యాల కోసం కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు.



# నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు ను భార్య ప్రాణాన్ని భర్త

- **బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన నిందితుడు!**
- **అక్రమ సంబంధం ఆ కుటుంబం లో కన్నీటి శ్లోకం**
- **హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన ఏసీపీ నారాయణ.**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి23):::**




అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది.తన మాట వినడం లేదని,ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు.హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు.పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాల్లోకి వెళ్తే.మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31),అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు.మాయమాటలతో పిలిపించి.. ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగా, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు. అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి, బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్దనుంచి ఒక సెల్ ఫోన్, హత్యకు వాడిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్,షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి సారథ్యంలో ప్రముఖులతో - ఉల్లెంగుల సందీప్ భేటీ

**జనగామ మార్చి23 (డిడి 9 వార్త )బ్యూరో**

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ హాల్‌లో ఈ రోజు జనగామ పట్టణ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ప్రముఖ రాజకీయ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రతిపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సారథ్యంలో జరిగింది. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, యువత పాత్ర వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం.



# రాయపర్తిలో బీఆర్ఎస్ విలేకరుల సమావేశం ప్రభుత్వ హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్

**పాలకుర్తి మార్చి 23(డిడి 9 వార్త)**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ 2026 2027 బడ్జెట్ అంకెల గారిడీ అభయహస్తం కాదు బస్మాసుర హస్తం అయింది అభయహస్తంలో 6 గ్యారెంటీ లు 13 పథకాలు 420 హామీలు ఉన్నాయి దింతో పాటు బీసీ డిక్లరేషన్ SC ST డిక్లరేషన్ లు అమలుకలేదు రెండు లక్షల రూపాయల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదు మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి మగవారికి డబల్ చేసి దోచుకుంటున్నారు ఇవన్నీటికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఎదురుచూడగా మొండి చేయి చూపించారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలను ఆశల పల్లకిలో తీసుకెళ్లి బీసీ లకు హామీలు అమలు చేయకపోగా బీసీలను రాజకీయ రిజర్వేషన్లు పేరిట మొదటి సంవత్సరం రోడ్ల మీద ధర్నాలు రాస్తారోకోలుతో రాజకీయ ఆర్థిక సామాజికంగా పైకి తీసుక పోతామని మైండ్ గేమ్ ఆడి ఈ సంవత్సర బడ్జెట్ లో గుండు సున్నా చూపించారు ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన ఓట్ల పని పూర్తి అయి గెలువగానే బోడి మల్లన్నగా చేసినారు మా ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసి తడిగుడ్డతో గొంతు కోస్తారా రాజకీయాలకు అతీతంగా మా బీసీలంతా ఐక్యమై మీ బట్టలు ఊడదీసి ఉరికిస్తామని హెచ్చరిస్తున్నాం బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన రేవంత్ రెడ్డికి రానున్న ఓట్లతో కర్రు కాల్చి వాతాలు పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అలాగే మహిళలకు నిరుద్యోగులకు విద్యార్థులకు యువతకు రైతులకు అంగవైకల్యులకు ఎ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు పైగా అబద్ధాల మీద అబద్ధాలు ఆడిన సీఎం భరథం పడతాం అబద్దలు దగా మోసంలో మన దేశంలోనే కాదు ప్రపంచంలోనే మొదటి స్థానం రేవంత్ రెడ్డికి తగ్గింది ఈ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి నిరోధకరాలు గత ప్రభుత్వం లో మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు గారు మంజూరు ఇచ్చిన నిధులు రాయపర్తి మండలంలో 50 కోట్లకు పైగా పెండింగ్ లో ఉంచారు ఇప్పటికే చాలా వరకు పనులను రద్దు చేసినారు ఈ నియోజకవర్గంలో నిధులు తెచ్చే దమ్ము ధైర్యం మీకు లేదు అనుభవం కూడా లేదు ఉత్తర ప్రగల్భాలతో కాలం గడుపుతున్నరు మీరు మొండి వైఖరిలో ఉన్నారు రాజకీయంగా బిఆర్ఎస్ పైన అక్కస్ తో ఉన్నారు కక్ష సాధింపులో ఉన్న విషయం అర్థం అవుతుంది మాపై ఉన్న మొండి వైఖరితో అభివృద్ధిని ఆపవద్దు ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే అమలేయ్యేటట్టు చూడాలని కోరుతున్నాము అభివృద్ధి ఆపిన వాళ్ళు ఓట్లను అడిగే అర్హత కోల్పోతారు మీ తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగుతే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గిరిపుత్రుల ఉత్పత్తులకు 'భద్రగిరి మార్ట్' భరోసా



- **మధ్యదళారుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయాలు**
- **మార్ట్ పనులను**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్**

భద్రాచలం, మార్చి 23 డిడి9 వార్త ఆదివాసీ మహిళా సంఘాలు, గిరిజన రైతులు పండించిన, తయారు చేసిన ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 'భద్రగిరి మార్ట్'ను ఏర్పాటు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత తెలిపారు. సోమవారం భద్రాచలం పట్టణంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భద్రగిరి మార్ట్‌ను ఐటీడీఏ పీవో బి. రాహుల్‌తో కలిసి ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిరు వ్యాపారాలు చేసుకునే గిరిజన మహిళలకు, రైతులకు ఈ మార్ట్ ఒక వరం వంటిదని కొనియాడారు. మధ్యదళారుల ప్రమేయం లేకుండా నాణ్యమైన ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించే అవకాశం కలుగుతుందన్నారు. మార్ట్‌లోని తృణధాన్యాలు, వివిధ రకాల పిండి పదార్థాలను పరిశీలించిన ఆమె.. ఉత్పత్తుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని సూచించారు. వినియోగదారులు సైతం ఎటువంటి కల్తీ లేని, స్వచ్ఛమైన ఆర్గానిక్ వస్తువులను సరసమైన ధరలకే ఇక్కడ లభిస్తాయని, వీటిని కొనుగోలు చేయడం ద్వారా గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

**అందుబాటులో గిరిజన బ్రాండ్ ఉత్పత్తులు:**

ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. మార్ట్‌లో గిరిజన మహిళలు సిద్ధం చేసిన ఇప్పపువ్వు లడ్డూలు, బర్ఫీ, చాక్లెట్లు, కరక్కాయ పౌడర్, తేనె, మిల్లెట్ బిస్కెట్లు, గానుగ నూనెలు వంటి ప్రత్యేక ఆకర్షణలతో పాటు.. నిత్యవసరాలైన బియ్యం, పప్పు దినుసులు, కొర్రలు, సజ్జలు అందుబాటులో ఉంచామని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, ఏపీవో వేణు, పీవీటీజీ అధికారి గన్యా, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఈఈ మధుకర్, ఏసీఎంఓ రమేష్, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జీసీసీ మేనేజర్ జయరాజ్ పాల్గొన్నారు.

# చెట్లె ప్రతొకరికి...మనుగడ..!!

- మానవులకు,,జంతువులకు కావలసిన జీవనచక్రమె చెట్లు,
- అటవీని కాపాడితె అందరిభ విషత్తు అందకారం కాదు,,,
- ప్రతీనీటిబొట్టు బ్రతకటానికి పట్టు,,,,
- చెట్లు,,మొక్కలను కాపాడితె నె వర్షా లు,,,
- ప్రపంచఆటవీదినోత్సవ ఉత్స వంలో,,,,
- రాష్ట శిశుసంక్షేమపంచాయితీ రాజ్ శాఖమంత్రి,సీతక్క,,,

ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి 23




చెట్లెప్రతొకరికి మనుగడ అవిలేనిదె మానవులు పశువులు పక్షాదులు బతుకుదెరువుగా కాలచక్రం ఉంది అడవులె ప్రకృతి అవిలేనిదె జీవకోటిలేదు వాటినికాపాడితెనె భవిషత్తు కలదు వాటినినరికితె అందరి మనుగడ అందకారమె అవుతుంది అనేది అందరం తెల్సుకోవాలని రాష్ట శిశుసంక్షేమ పంచాయితీరాజ్ శాఖలమంత్రి సీతక్క సూచించారు ప్రపంచ అటవీ దినోత్సవ ఉత్సవానికి ముఖ్య అథితులగా హజరైమాట్లాడారు,,భూమి మీద బ్రతుకుతున్న ప్రతీజీవరాశికి నీరు అవసరం ఆనీరువర్షాల రూపంలొ ఆకాశానికి చెట్లవలన చల్లటిగాలులు వీస్తెనె మేఘాలు వర్సిస్తాయి అప్పుడెభూమ్మీద వర్షాలు కురుస్తాయి భూమ్మిదపడిన ప్రతీనీటిబొట్టు భూమిలొకి ఇంకుతుంది పంటలు పండుతాయి ఆహరంవస్తుంది దాహంతీరును స్నానంచేస్తె హనికరమైన మురికి శరీరంనుంచి పోయి ఆరోగ్యంగా ఉంటాము,,మనుషులతొ పాటు పశువులు,,పక్షాదులు బ్రతుకును అందుకె చెట్లను కాపాడాలని సూచించారు, అడవుల్లొ పడినవర్షం నీరుపోకుండా ఆనకట్టలు కట్టెది,, చెట్లకుకాసిన అనేకపండ్లు ఫళాలు తిన ఆరోగ్యంగా ఉంటాము చెట్లెలేకపోతె మనంలేము అనేదిగుర్తించుకోవాలన్నారు,,



**అడవులను కాపాడటం అందరిబాద్యత...!!**

అడవులను కాపాడటం అందరిబాద్యతని అటవీశాఖ అదికారులు సూచించారు ప్రపంచ అటవీదినొత్సవం సందర్బంగా అధికారులు మాట్లాడుతు ఉద్యోగులె కాకుండా ప్రతొకరు సామాజిక బాద్యతగా అడవులను కాపాడాలన్నారు అటవీశాఖ అధికారులు సిబ్బంది ఇంటిపట్టున లేకుండా గ్రామాలకు వెల్లి అడవిలొ తురిగి ప్రతిచెట్టును పరీశీలించేది,తిరిగి ఇండ్లకు ఎప్పుడు వెల్తారొ గాని ఇబ్బందులు పపడుతున్నారు అటవీశాఖ సిబ్బంది పడేబాధలు ఎవరుపట్టించుకునెవారులేరు,





# విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న, సెయింట్ మేరీ హైస్కూల్

- కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యంలో నాణ్యమైన ఎడ్యుకేషన్...
- రెండు మండలాల్లో నెంబర్ వన్‌గా అవతరించిన విద్యా సంస్థ

గోవిందరావుపేట, మార్చి 23( డి డి 9 వార్త)




గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ స్థాయి ఎడ్యుకేషన్ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న,సెయింట్ మేరీ హై స్కూల్ నేడు రెండు మండలాల్లో నెంబర్ వన్ విద్యా సంస్థగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పసర గ్రామంలో విద్యారంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తోంది. ఈ విద్యాసంస్థ అభివృద్ధి వెనుక కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి దూరదృష్టి, కట్టుదిట్టమైన నిర్వహణ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. "విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు కాదు, విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం" అనే సిద్ధాంతంతో స్కూల్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు.

**నాణ్యమైన బోధన– ఆధునిక సదుపాయాలు**

స్కూల్‌లో అనుభవజ్ఞులైన టీచర్లు, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇంగ్లీష్ మీడియం బోధన, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక శిక్షణ, కంప్యూటర్ ల్యాబ్ వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రెగ్యులర్ అసెస్‌మెంట్స్ నిర్వహిస్తున్నారు. పిల్లల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, డిసిప్లిన్, కాన్ఫిడెన్స్ పెరిగాయి" అని పలువురు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**రెండు మండలాల్లో నెంబర్ వన్ గా సెయింట్ మేరీ**

రెండు మండలాలలో సెయింట్ మేరీ హై స్కూల్ నెంబర్ వన్ గా కొనసాగుతుంది. అకాడెమిక్ రిజల్ట్‌స్‌లో ప్రతీ ఏడాది మెరుగైన ఫలితాలు సాధిస్తూ, క్రీడలు మరియు కల్చరల్ యాక్టివిటీస్‌లోనూ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో స్కూల్ విద్యార్థులు పలు బహుమతులు సాధించడం విశేషం. స్కూల్ యాజమాన్యం ప్రకారం - "ప్రతి విద్యార్థి లోని ప్రతిభను గుర్తించి, సరైన దిశలో మార్గనిర్దేశం చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

**విలువలతో కూడిన విద్య**

అకాడెమిక్స్‌తో పాటు మోరల్ వాల్యూస్, డిసిప్లిన్, సోషల్ రెస్పాన్స్‌బిలిటీ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వాలుగా తీర్చిదిద్దుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ నగర స్థాయి ఎడ్యుకేషన్ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

**నవోదయ ప్రవేశ పరీక్షల్లో సెంట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ**

సెంట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాఠశాల విద్యార్థులు 12వ ర్యాంకు, 68వ ర్యాంకు, 91వ ర్యాంకులు సాధించి నవోదయకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమైంది. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ గొప్ప ఫలితం.

**విద్యారంగానికి ఆదర్శంగా నిలుస్తున్న సెయింట్ మేరీ స్కూల్ప**

సర గ్రామంలో విద్యారంగానికి ఆదర్శంగా నిలుస్తున్న సెయింట్ మేరీ స్కూల్, నిజంగా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తోంది. కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి నాయకత్వంలో ఈ విద్యాసంస్థ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



# మేడారంలో మందకృష్ణ మొక్కులు,,,!!

- ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర,,,
- శ్రీ సమ్మక్క - సారలమ్మలను దర్శించుకున్న. మహనేత,,,
- మహా జననేతపద్మశ్రీ మంద కృష్ణ ,రాకతొఘనస్వాగతం,,,
- దేవతలకు చీరె,,సారె సమర్పన,,,

ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి 23

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ, మేడారంలొ మొక్కులు సమర్పించారు,,మండలంలొని ఊరట్టంలొ ఎమ్మార్పీఎస్ నేత గజ్జల ప్రసాద్ కూతుర్లకు కర్ణవేదన శుభకార్యం నిర్వహించారు ఈశుభకార్యానికి ముఖ్య అతిథులుగా హజరయ్యరు మొదటగా మేడారం సందర్సించి సమ్మక్కసారలమ్మ దేవతలను దర్సించుకున్నారు అధికారులు పూజారులు మందకృష్ణకు ఘనస్వాగతం పలికారు దేవతలకు పూజలు చేసి పట్టువస్త్రాలు,,పసుపుకుంకుమలు హమర్పంచుకున్నారు మందకృష్ణ మేడారం సందర్సించడం ఇదేప్రథమం అయినందున మేడారంకు రాష్టనాయకులు, జిల్లావ్యాప్తంగా అన్నిమండలాలకు చెందిన ఎమ్మర్పియస్ నాయకులు,,కార్యకర్తలు పెద్ద ఎత్తునతరలివచ్చారు,,గద్దెలప్రాంతం అంతా అలజడిగా మారింది అనంతరం గద్దెల ప్రాంగణంలో మాట్లా డుతూ..

కాకతీయులు, ఆదివాసీల పైన చేసిన దౌర్జన్యాలను, అణిచివేతలకు, ఆదివాసీలు అడవిలోబ్రతుకుతున్నటు వంటి జీవన విధానాలను వారి యొక్క స్వేచ్ఛను హరిస్తూ, శిస్తు, పన్నుల ద్వారా బెదిరించి దౌర్జన్యా లకు పాల్పడిన కాకతీయుల పై దండెత్తి, మేడారం కేంద్రంగా,నగారా మోగించి భీకర యుద్ధ భూమిలో, అలుపెరుగని పోరాటం చేసి, జాతి కోసం, ఆత్మ గౌరవం కోసం, హక్కుల కోసం, తృణప్రాయంగా కుటుంబమే సజీవ నరమేధంలో భాగస్వాములై, వనజాతి ప్రజల కోసం, వారి యొక్క సామంత రాజ్యం కోసం అరణ్యంలో వనదేవతలుగా ఎన్నో ఏండ్ల కానుండి కీర్తింపబడుతూ, దేశంలోనే కాక ఆసియా ఖండంలోనే అతి గొప్పగా కోట్లాది మంది భక్తులను ఆశీర్వదిస్తున్నారు ఈ తల్లులు.ఈరోజు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దగ్గరికి వచ్చి దర్శించుకోవడం ఒక గొప్ప తరుణంగా భావిస్తున్నారన్నారుఈకార్యక్రమంలో, MSP జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ పుట్ట రవి మాదిగ గుగ్గిళ్ళ పీరయ్య వేల్పుల సూరన్న మాదిగ మాదిగ MSP ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ MSP జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ MRPS పుల్లూరి కరుణాకర్ మాదిగ MSF ములుగు జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ MRPS MSP రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ వావిలాల స్వామి మాదిగMSP MRPS ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులుMRPS జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగMSP జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ MSP జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిMSP జిల్లా నాయకులు ఎంపెల్లి మల్లేష్‌మాదిగ భూపాలపల్లి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగMRPS జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ ఎటునాగరం మండల అధ్యక్షులు ఏం పెల్లి జాషు మాదిగ తాడ్వాయి మండల నాయకులు దుర్గారావు మాదిగ కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు నరేష్ మాదిగ..MRPS భూపాలపల్లి మండల అధ్యక్షులు చిరుపంగి చంటి మాదిగ MSP భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# విచారణలో నా పాత్ర ఉందని తేలితే ఏ శిక్షకైనా నేను రెడీ..!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి23):::**



గత 15 రోజుల క్రితం మన గ్రామ పంతులు అయిన వేణయా పంతులు నా దగ్గరికి వచ్చి మన గుడి వాస్తుకు లేదువాస్తు సరిచెయ్యాలి అభివృద్ధి పనులు చెయ్యాలి అని నాతో చెప్పారు నాకు ఆరోగ్యం బాగాలేక గ్రామ పెద్దలైనా పెద్ద నర్సింహ మరియు ఇతరులకు చెప్పి చేసుకో అని పంతులుకు తెలిపిన అని శ్రీ వేణుగోపాలస్వామి నిధులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వేముల నర్వ గ్రామానికి చెందిన చిన్న నరసింహులు తన ఆవేదన వ్యక్తం చేశారు.తనపై లేనిపోని కార్టూన్లు వేస్తున్నారని దీనిపై తను చాలా ఆందోళన గురయ్యానని చెప్పుకొచ్చారు. చిన్న నరసింహులు చెప్పిన ముఖ్యమైన విషయాలు ఏమిటంటే.. మన గ్రామ పంతులే కదా అని సాధారణంగా చెప్పేసిన ఎక్కువ ఆలోచన చెయ్యలేదు పెద్ద నర్సింహ మన గ్రామ పెద్దలకు చాలా మందికి ఫోన్ చేసిన అని కూడా చెప్తున్నార. ఆ తరువాత నేను హాస్పిటల్ పోయిన దాదాపు వారం రోజులు అక్కడే ఉన్న... నేను గుడి దగ్గరకు పోయి ఏం జరుగుతుందో చూడలేదు.ఇట్టి విషయం నాల్గు రోజుల క్రితం అసలు విషయం మీతో పాటే నాకు తెలిసింద.దీనిని విచారణ చెయ్యాల్సిందే కచ్చితంగా నేను గ్రామస్థులతో కలసి కేసు వెయ్యటానికి వచ్చిన... న్యాయం జరిగే వరకు నేను పోరాటం చేస్తా..!కానీ నేను ఏదో తప్పు చేసినట్లు..10 లక్షలు నేను ఆఫర్ చేసినట్లు..వివిధ సోషల్ మీడియాలల్లో పోస్ట్ లు పెడుతున్నారుప్రధానంగా సర్పంచ్ భర్త అని...! నాపై పెడుతున్న ఇట్టి పోస్ట్ లకు ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉన్నాయా.?అసలు ఆ పంచాయతీలో నేను పైసల ప్రస్తావన మాట్లాడనే లేదు..! అయినా బొమ్మలు కార్టూల్ లు తయారు చేసి పెడుతున్నారు...! ఆ విధంగా నాపైన దుష్ప్రచారం చేసిన వారి పైన చట్టపరమైన చర్యలకు కచ్చితంగా వెళ్తాను..! నన్ను రాజకీయంగా టార్గెట్ చెయ్యటానికి ఇది సమయం కాదు..!. గుడి దగ్గర జరిగిన తవ్వకాల గురించి న్యాయం కోసం గ్రామస్థులతో పాటు నేను వస్తాను.ఎంతటి విచారణకైనా ముందుకువెళ్తాము.కానీకొంతమంది పనిగట్టుకొని సోషల్ మీడియాలో యూ ట్యూబ్,ఇన్స్టాగ్రామ్ లలో ఏ ఆధారం లేకుండా సర్పంచ్ భర్త 10 లక్షల ఆఫర్ అని పదే పదే పోస్టులు పెట్టి నా ప్రతిష్ట దిగజార్చిన వారికి ముందు ముందు అసలు విషయం తెలుస్తది పక్క. గ్రామస్తులకు తెలియజేస్తున్నది ఏమనగా నా పైన వస్తున్న ఆరోపణలు అన్ని పచ్చి అబద్ధం... శుద్ధ అబద్ధం..

# శ్రీరామనవమి ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- **26న ఉదయం రిపోర్ట్ చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం**
- **భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి**
- **మిథిలా స్టేడియంలో అధికారులతో సమీక్ష**

**భద్రాచలం, మార్చి 23 (డిడి9 వార్త)**



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణలో విధులకు కేటాయించబడ్డ అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. సోమవారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సెక్టార్లలో విధులు పొందిన అధికారులు ఈ నెల 26వ తేదీ ఉదయం 9 గంటలకల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. తమకు కేటాయించిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ, కేటాయించిన పనులను పగడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా గెస్ట్ హౌస్‌ల వద్ద ఉండే అధికారులు వీఐపీలు, వీవీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు తనిఖీ చేసుకోవాలని సూచించారు.

**భక్తుల భద్రతే ప్రాధాన్యం**

కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య శిబిరాలకు తరలించాలని, ఇందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని తెలిపారు.

# భద్రాద్రి రామయ్య కల్యాణానికి పక్కా ఏర్పాట్లు చేయాలి

- **ఈనెల 27న సీఎం చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ**
- **అధికారులు సమన్వయంతో పనిచేయాలి:**
- **ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఆదేశం**

**భద్రాచలం మార్చి 23 డిడి9 వార్త**




ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 28న నిర్వహించనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు ఈనెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రత్యేక పాసులు జారీ చేసి, రద్దీ తగ్గించే విధంగా పరిమిత సంఖ్యలోనే వ్యక్తులను అనుమతించాలని ఆదేశించారు. దేవాలయ స్థానాచారులతో చర్చించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిమిషానిమిషం ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి దైవ దర్శనం అనంతరం భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసి, తదనంతరం మిథిలా స్టేడియంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు . మిథిలా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిఐపీలు, వీఐపీలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, వారికి ప్రత్యేక లైజనింగ్ అధికారులను నియమించాలని సూచించారు. కళ్యాణ అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు లంచ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం కళ్యాణం అనంతరం తలంబ్రాలు కోసం భక్తులు కల్యాణ మండపంపైకి రావడానికి ప్రయత్నించే పరిస్థితులు ఉండటం గమనించి, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూముల వివరాలు, దేవస్థానంలో ఉన్న సమస్యలు, భద్రాచలం పట్టణానికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తి సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం, ఆలయ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే కార్యక్రమాలు కావున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత, ట్రాఫిక్, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. మిథిలా స్టేడియం మరియు ఆలయ పరిసర ప్రాంతాల్లో జనసమ్మర్థాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడింగ్, క్యూలైన్లు, ప్రత్యేక ప్రవేశనిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని, పోలీసు శాఖతో సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వివిఐపీలు, వీఐపీలకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రత్యేక బృందాలను నియమిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖలన్నీ తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, కార్యక్రమాలన్నింటినీ సమయానికి పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, దేవస్థాన ఈ ఈ రవీందర్, తాసిల్దార్ వెంకటరమణ,పంచాయతీ ఈ ఓ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం

- **గౌడ సంఘం ఆహ్వానం మేరకు పనుల సమీక్ష**
- **భక్తులకు మెరుగైన సౌకర్యాలపై దృష్టి**
- **ఆలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరం**
- **తూంకుంట ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనుల పరిశీలనలో మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్**

**తూంకుంట,మార్చి 23,(డిడి9 వార్త):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 300వ డివిజన్ తుంకుంటలోని పోతాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ పనులను తుంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ పరిశీలించారు. ఆలయ గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఆయన ఆలయానికి విచ్చేసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎద్దు నాగేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణం సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, దాతలు అందరూ కలిసి ఆలయ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మన్నె బిక్షపతి యాదవ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, టి. దర్శన్ గౌడ్, టి. మురళీ గౌడ్, టి. ప్రవీణ్ కుమార్ గౌడ్, టి. ముత్యాలు గౌడ్,టి.రాజు గౌడ్,పంజాల రాజు గౌడ్,టి.నాగేష్‌గౌడ్, పి.రాజు గౌడ్ తదితరులు మరియు భక్తులు పాల్గొన్నారు.





## అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...!!



- రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...
- 70 లక్షల మంది రైతన్నలకు 9, 000కోట్ల రూపాయలు రైతు భరోసా,,,
- నిధులు విడుదల చేసిన సీ,,ఎం డిప్యూటి సి ఎం ,
- మండల కాంగ్రేసు కమిటి దన్యవాదములు,,,

**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త మార్చి23**

అన్నదాతలకు అండగా నిలిచిన కాంగ్రేసు ప్రభుత్వం అని హర్షిస్తున్నారు,,మండలకాంగ్రేసు పార్టీ కమిటి అద్యక్షుడు బొల్లుదేవెందర్ ముదిరాజ్ మాట్లాడారు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క గారికి , రైతుల పక్షాన కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు... ఆదివారం రోజున సాయంత్రం 70 లక్షల మంది రైతులకు 9,000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధుల విడుదలకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో రైతును రాజును చేయాలని రుజువు చేస్తూ సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామ వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికీ , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారికి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి రైతుల పక్షాన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియ జేసినారు.. అనంతరం తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు 70 లక్షల మందికి 3600 కోట్ల రూపాయలను బటన్ నొక్కి రిలీజ్ చేసినారు. ఈరోజు బ్యాంకులు సెలవు కావడంతో రేపు రైతు అకౌంట్లో డబ్బులు జమ కానున్నాయి.45 రోజుల్లో మూడు విడతల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ కానున్నాయి. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరికి కింటాకు 500 రూపాయల బోనసిస్తూ, రైతు కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చి పంటకు ఎన్నడు లేని విధంగా క్వింటా కు 20 నుండి 25 వేల రూపాయలు మిర్చికి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతుల పక్షాన నిలబడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం అని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మొన్న రైతుకులకు ఇవ్వ వలసినంత ఏరియా ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి రైతులకు యూరియా కొరత లేకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.





## అనంతారం గ్రామంలో ఘనంగా నూతన రామాలయం ప్రారంభోత్సవం ..

- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభం...
- వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్త పూజలు
- ఆంధ్రప్రభ చీఫ్ జనరల్ మేనేజర్ ఎగ్జిక్యూటివ్, ఎడిటర్ పసునూరి భాస్కర్, జీఎం పసునూరి రమేష్ పాల్గొన్నారు..
- మొదటి రోజు యాగశాలలో దంపతుల ప్రత్యేక పూజలు
- భారీగా హాజరైన గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు
- భక్తి, ఆధ్యాత్మికతల నడుమ వైభవంగా సాగిన మహోత్సవం...



**మణుగూరు.మార్చి 23(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో ఆంధ్రప్రభ చీఫ్ జనరల్ మేనేజర్ ఎగ్జిక్యూటివ్, ఎడిటర్ పసునూరి భాస్కర్, జనరల్ మేనేజర్ పసునూరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతన రామాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, వేద పండితుల చేతుల మీదుగా మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆలయ కమిటీ సమక్షంలో జరిగిన ఈ వేడుక భక్తి, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా వైభవంగా సాగింది. ప్రారంభోత్సవం మొదటి రోజు అయిన సోమవారం శుభవేళలో యాగశాలలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదఘోషల మధ్య జరిగిన ఈ యజ్ఞాలు భక్తులను ఆధ్యాత్మిక పరవశ్యంలో ముంచెత్తాయి. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. నూతన రామాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ చీఫ్ జనరల్ మేనేజర్ ఎగ్జిక్యూటివ్, ఎడిటర్ పసునూరి భాస్కర్, జనరల్ మేనేజర్ పసునూరి రమేష్, మిమిక్రీ రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, సంప్రదాయం, ఐక్యతలతో కూడిన ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పిందనీ తెలిపారు.

## ఏజెన్సీలో ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య

**మంగపేట మార్చి 23డీడీ 9 వార్త**



ములుగు జిల్లా ఏజెన్సీలో ఏటూర్ నాగారం ఐటిడిఏ పరిధిలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తూ ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో నాన్ ట్రైబల్ బోగస్ పట్టా భూముల పేరుతో ఇసుక మేటలకు పర్మిషన్ ఇవ్వద్దు అంటూ గిరిజనేతరులు చేపడుతున్న ఎన్టీఆర్ విగ్రహం ఎస్.కె మహమ్మద్ హుస్సేన్ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని 1/59 1/70 పెసా చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు భూమి పట్టాలు ఇవ్వద్దని ప్రభుత్వ భూమిలో పగిడిపెల్లి వెంకటేశ్వర్లు కట్టిన ఇంటి నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తొలగించాలి. నక్క పుష్ప కొమరయ్య ప్రభుత్వ భూములు కట్టిన ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని. ఏజెన్సీ ప్రాంతంలో కొత్తగా గిరిజనేతరులకు కరెంటు మీటర్లు ఇవ్వద్దు. కత్తి గూడెం 3వ ఇసుక క్వారీ గిరిజనేతరలతో ఏర్పాటు చేశారు ఇట్టి 3వ ఇసుక క్వారిని రద్దు చేయాలి. ఆదివాసి గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీల డీఎల్సీలు నిర్వహించాలని. ఆదివాసి జనరల్ సంఘాలకు ఇసుక క్వారీల ద్వారా క్యూబిక్ మీటర్ కు 10 రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఏటూర్ నాగరం ఏజెన్సీలో మొట్టమొదటిసారి జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్య సీమ జిల్లా నాయకులు తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు, గొప్ప చంద్రకాంత్, ఆక తిరుమలరావు, పూనెం రాములు, తాటి సునీల్, మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

## ఐ టి డి ఏలో వినతులవెల్లు వేనా,,,పరిస్కారం ఉందా,,?

- గడిచినా అంతా ఆదేవిధంగా సాగింది సారూ,,,
- పీ ఓ కు అర్జీలు ఇస్తె సంబంది తశాఖకు పంపిస్తె పక్కకె,,,
- అర్జీదారునికి అన్యాయమె మళ్లీ ఇటువైపు రాలె,,,
- ఇదంతా పీ ఒ దృష్టికివెల్లకుం డా అధికారులె అడ్డుపఢెను,,
- గిరిజనులు అభివృద్ది కుంటు పడెను,,,
- కలెక్టర్ సారు మీరెమె గ్రీవెన్స్ డె అని మమ్మల్ని రమ్మనిరి,,,
- అర్జీలు పరిస్కారం ఆయెనా గిరిజన సంఘాల ఆవేదన,,,






**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 23**

ఐ టి డి ఎ లో వినతుల వెల్లు వెనా పరిస్కారం ఉందా? అనేదిప్రశ్నార్థకంగా ఉందంటున్నారు ఈ ఆపీసుకు పెద్దదిక్కైన పీ ఒ బదిలీపై వెల్లారు చైర్మెన్ అయిన జిల్లాకలెక్టర్ సోమవారం ఐటిడి ఎ లో ప్రజావాణి ఉందని తెలపారు జిల్లావ్యాప్తంగా ప్రజలు ప్రజాప్రతినిధులు,,గిరిజనసంఘాలు, హాజరయ్యారు ఆయాశాఖల అధికారులు కూడాహజరుకావాలని ఆదేశించారు కాని అధికారులు తొమ్మిదిశాఖల నుంచిరావాలి, కానివచ్చారొ లేదొ తెలియకుండా పొయింది ఎందుకంటె మూలిగెనక్కపై తాటిపండు పడినచందంగా అర్జిలతొ ఆశగా గిరిజన ప్రజలె పెద్ద ఎత్తునవచ్చారు ఇక ఈమందిలో ఎ అధికారివచ్చారొ లెదొ ఎవరుచూస్తారు, అర్జిలైతె బాగానె సమర్పించారు,,

**కలెక్టర్ సారు,,,అర్జిలు పరి స్కారం అయెనా పక్కకెనా?**

కలెక్టర్ సారు మేము గ్రీవెన్స్ డెడ్ ఇచ్చిన అర్జిలుపరిస్కార అయెనా? పక్కకెనా ఐటిడి ఎ అదికారులపైన అనుమానాలు వస్తున్నాయి గతంలొ ఎన్నడుపరిస్కరించిన దాఖలాలు లేవని గిరిజన సంఘాలనాయకులు ఆరొపిస్తున్నారు ఇప్పుడు కలెక్టర్ సారు గ్రీవెన్స్ డె అని ఏర్పాటు చేయించారు గిరిజనప్రజలు సమర్పించిన దరఖాస్తులు చూసెనా బుట్టలొ పడెసినట్లేనా? అంటున్నారు పరిస్కారం అయితె అదృష్టమె కాకుండా అయితె అంతెసంగతులు ఐటిడి ఎ లొ పనిచేస్తున్న ఒకొక్కశాఖలొ అధికారి ముదిరిపోయి ఉన్నారని ఆదివాసి సంఘాలు అంటున్నారు,

